


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 214 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 9 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥
VOLUME :12 ISSUE :214 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 9 APRIL 2026 PRICE : 1/- RS
Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## వచ్చే ఏడాది నా పాదయాత్ర... చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

- దోచుకో.. పంచుకో.. తినుకో సిద్ధాంతంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న జగన్
- రెండేళ్లలో చంద్రబాబు రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపణ
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మండిపాటు
- వచ్చే సంవత్సరం పాదయాత్ర
- నా పాదయాత్రలో చంద్రబాబుకి రోజుకో సినిమా
- తాడేపల్లిగూడెం పార్టీ నేతల సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్: వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర మొదలవుతుందని, ఆ తరువాత చంద్రబాబుకు రోజుకో సినిమా చూపిస్తామని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తాడేపల్లిగూడెం పార్టీ నేతలతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి పాలనకు సగం టర్మ్ అయిపోయింది. మిగిలింది ఒక సగం టర్మ్ మాత్రమే. ఇంకో సంవత్సరం దాటితే, రేపటి సంవత్సరం వచ్చేసరికి నా పాదయాత్ర కూడా స్టార్ట్ అవుతుంది. దాని తర్వాత నేను కూడా రోడ్డుమీదకు వచ్చి ఒకటిన్నర సంవత్సరం ప్రజలతోనే నియోజకవర్గాల్లో తిరుగుతూ ఉంటాను. పాదయాత్ర స్టార్ట్ అయిన తర్వాత చంద్రబాబుకు ప్రతి రోజు సినిమా చూపిస్తాం.

మిగతా 2లో





## హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు.. ముగ్గురి మృతి

- సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద రోడ్డు ప్రమాదం
- నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీదం వెళుతున్న ఇద్దరిని ఈడ్చుకెళ్లిన కారు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మిగతా 2లో




## విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను తగ్గించుకోండి

- ఛార్జీలను 25 శాతం మేర తగ్గించుకోవాలని ప్రధాన విమానాశ్రయాలకు ఆదేశాలు
- మూడు నెలల పాటు తగ్గింపులు అందించాలని సూచన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో నష్టాలు చవిచూసిన విమానయాన సంస్థలు

మిగతా 2లో



## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

- రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం
- పోర్టులను అనుసంధానిస్తూ ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధికి ప్రణాళికలు
- గోదావరి పుష్కరాల్లోపే రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశం
- తక్కువ రవాణా వ్యయం కోసం ఈవీ బస్సుల వినియోగం పెంచాలని సూచన
- ప్రధాన నగరాలకు ఔటర్ కారిడార్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని నిర్దేశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన

మిగతా 2లో



## 'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య' అని పేరు పెట్టుకోండి

- మావిగన్ ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్
- వందేళ్లయినా అమరావతి పూర్తి కాదని వ్యాఖ్య
- అమరావతిలో రాధాకృష్ణ బ్యాచ్ ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారం, ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్య లపై మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. కృష్ణా జిల్లా ముస్తాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అటు రాజధాని అంశంపై,

మిగతా 2లో

## 'మై టీడీపీ యాప్' టాప్ పెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

- కష్టపడిన వారిని గుర్తించడమే పార్టీ సిద్ధాంతమని లోకేశ్ స్పష్టీకరణ
- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశం
- కార్యకర్తలను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న వైనం

మిగతా 2లో



## నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు... పోలింగ్ కు సర్వం సిద్ధం



- అసోం, కేరళ, పుదుచ్చేరిలో గురువారం ఒకే విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగం
- అసోంలో వరుసగా మూడోసారి గెలుపుపై బీజేపీ ధీమా
- కేరళలో అధికారాన్ని నిలబెట్టుకోవాలని పినరయి విజయన్ సర్కార్ పోరాటం
- పుదుచ్చేరిలో ఐదోసారి సీఎం పీఠంపై ఎన్. రంగస్వామి కన్ను

మిగతా 2లో

## ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది... గవర్నర్ జోక్యం చేసుకోవాలి



- ప్రభుత్వ అప్పులపై ఆర్థిక శాఖ తప్పుడు లెక్కలు చూపిందని గవర్నర్‌కు బొత్స ఫిర్యాదు
- 2024-25లో రూ. 20,500 కోట్లకు పైగా అప్పులు తక్కువగా చూపారని ఆరోపణ
- ఆఫ్-బడ్జెట్ రుణాలు, పబ్లిక్ అకౌంట్ నిధులను దాచిపెట్టారని విమర్శ
- తప్పుడు సమాచారాన్ని ఉపసంహరించుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మిగతా 2లో

## నారా లోకేశ్ 87వ రోజు ప్రజాదర్బార్... సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

- మంగళగిరిలో 87వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్
- విజయవాడ లోకో పైలట్ల గ్యాలా డిపో తరలించవద్దని సిబ్బంది వినతి
- కోవిడ్ నష్టాల నేపథ్యంలో ఆదుకోవాలని కోరిన హైర్ బస్సుల యజమానులు
- తమ భూమి కబ్జాకు గురైందని న్యాయం చేయాలని కోరిన కర్నూలు మహిళ
- వినతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేశ్ హామీ

మిగతా 2లో



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు.. ఒప్పందం నుంచి వైదొలగుతామన్న ఇరాన్... హర్మూజ్ మళ్లీ మూసివేత

- మధ్యప్రాచ్యంలో కాల్పుల విరమణ ఒప్పందానికి గండి
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో మళ్లీ రాజుకున్న వివాదం
- కీలకమైన హర్మూజ్ జలసంధిని మరోసారి దిగ్బంధించిన ఇరాన్
- ఒప్పందం నుంచి వైదొలుగుతామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరిక
- చమురు రవాణా నిలిచిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

పెన్ పవర్ డెస్క్:మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం అమెరికా చొరవతో కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ప్రమాదంలో పడింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగించడమే దీనికి కారణమైంది. ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా పరిగణించిన ఇరాన్, ఒప్పందం నుంచి వైదొలుగుతామని



మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు...

# పోలింగ్ కు సర్వం సిద్ధం

దేశవ్యాప్తంగా రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తున్న అసెంబ్లీ ఎన్నికల పర్వంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రేపు (ఏప్రిల్ 9) గురువారం నాడు రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారు. మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు ప్రాంతీయ, జాతీయ పార్టీలకు ఒక అగ్నిపరీక్షగా మారనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఈ ఎన్నికల ఫలితాలను కూడా మే 4వ తేదీన ప్రకటించనున్నారు.

**అసోం**

అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే కూటమిలో భాగంగా బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పట్టుదలగా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి సారథ్యం వహిస్తున్నారు. 2016-2021 మధ్యకాలంలో శర్బానంద సోనోవాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలో పునరుజ్జీవం కోసం ప్రయత్నిస్తోంది. ఆరు పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి బరిలోకి దిగుతోంది. అఖిల్ గొగోయ్‌కు చెందిన రైజోర్ దళ్, లురిన్‌జ్యోతి గొగోయ్ నేతృత్వంలోని అసోం జాతీయ పరిషత్ ఈ కూటమిలో కీలక పార్టీలుగా ఉన్నాయి.

రాష్ట్రంలో మొత్తం 2.5 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు సమానంగా 1.25 కోట్ల మంది పురుషులు, మహిళలు ఉన్నారు. అలాగే 318 మంది ట్రాన్స్‌జెండర్లు, 18-19 ఏళ్ల మధ్య వయసున్న 6.42 లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు.

**కేరళ**

దేశంలో కమ్యూనిస్టులకు చివరి కంచుకోటగా ఉన్న కేరళలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీపీఎం నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోని 140 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. గత నాలుగు దశాబ్దాలుగా కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తున్నాయి. అయితే, 2021లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) వరుసగా రెండోసారి గెలిచి ఈ సంప్రదాయానికి తెరదించింది. ఇంతకుముందు ఎల్‌డీఎఫ్ 1980, 1987, 1996, 2006, 2016లో అధికారంలోకి వచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఈసారి ఎలాగైనా తిరిగి అధికార పగ్గాలు చేపట్టాలని భావిస్తోంది. ఈ కూటమి 1982, 1991, 2001, 2011లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

కేరళలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.39 కోట్ల మంది మహిళలు, 1.32 కోట్ల మంది పురుషులు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 4.66 లక్షల మంది యువత తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు.

**పుదుచ్చేరి**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) అధినేత, ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేశారు. కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన 76 ఏళ్ల రంగస్వామి, 1990లలో మంత్రిగా పనిచేశారు.

2001లో తొలిసారి, 2006లో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌తో విభేదాల కారణంగా 2008లో వైదొలిగి, సొంతంగా ఏఐఎన్ఆర్‌సీ పార్టీని స్థాపించారు. 2011లో మళ్లీ గెలిచి మూడోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించి, 2021లో ఎన్డీయే కూటమిలో భాగంగా నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు.

ఇక్కడ మొత్తం 9.44 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 5 లక్షల మంది మహిళలు, 4.43 లక్షల మంది పురుషులు, 139 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 23,033 మంది యువత తొలిసారి ఓటు వేయనున్నారు.

### ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది...

# గవర్నర్ జోక్యం చేసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అప్పుల విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ తప్పుడు, అసంపూర్ణ సమాచారాన్ని శాసనమండలికి సమర్పించిందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు బుధవారం ఒక లేఖ రాశారు. ఫిబ్రవరిలో జరిగిన మండలి సమావేశాల్లో ఓ ప్రశ్నకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన సమాధానంలో వాస్తవ అప్పుల వివరాలు పూర్తిగా లేవని, గణాంకాలను తక్కువ చేసి చూపారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ కాపీని వైసీపీ మీడియాకు విడుదల చేసింది. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం అప్పులు రూ. 60,485 కోట్లుగా పేర్కొన్నారని, అయితే కాగ్ (జూా+) ఆడిట్ ప్రకారం వాస్తవ నికర అప్పులు రూ. 81,082 కోట్లుగా ఉన్నాయని బొత్స వివరించారు. ఈ రెండింటి మధ్య రూ. 20,500 కోట్లకు పైగా తేడా ఉందని, దీనికి సరైన కారణాలు కనిపించడం లేదని తెలిపారు. ఆర్‌బీఐ నుంచి తీసుకున్న 'వేజ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు', పబ్లిక్ అకౌంట్ కింద ఉన్న డిపాజిట్లు, రిజర్వ్ ఫండ్స్ వంటి ముఖ్యమైన అంశాలను ప్రభుత్వం తన లెక్కల్లో కలపలేదని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా, 2025-26లో ఆఫ్-బడ్జెట్ రుణాలు ఏవీ లేవని ప్రభుత్వం చెప్పడం కూడా సరికాదన్నారు. మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు సమీకరించారని, ఇవి కూడా ప్రభుత్వ అప్పుల కిందకే వస్తాయని గుర్తుచేశారు. శాసనసభకు తప్పుడు సమాచారం ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బొత్స అన్నారు. ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకుని, తప్పుడు సమాధానాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అలాగే, ఈ తేడాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాధనానికి సంబంధించిన విషయాల్లో పారదర్శకత చాలా అవసరమని బొత్స తన లేఖలో స్పష్టం చేశారు.

# వచ్చే ఏడాది నా పాదయాత్ర... చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

- మొదటి పేజి తరువాయి

**చంద్రబాబు చర్యలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తున్నారు**

అన్నింటికన్నా ఆశ్చర్యం కలిగించే విషయం మావిగన్. నిజంగా చంద్రబాబుకు మోస్ట్ ప్రాక్టికల్ సొల్యూషన్ ఇచ్చాం. మనం చాలా లౌక్యంగా అయ్యా చంద్రబాబు గారు మీరు చేస్తున్న చర్యలతో రాష్ట్రానికి ఎప్పటికీ క్యాపిటల్ లేకుండా చేస్తున్నారు. అలా చేయడం వల్ల రాష్ట్రానికి మీ తీరుతో క్యాపిటల్ అనేది ఉండదు. ఇది మానుకోండి. అమరావతి అని మీరు రైతులను మోసం చేస్తున్నారు. అమరావతి అని ప్రజలను మోసం చేస్తున్నారు. ఆ అమరావతిలో రోడ్లు వేయడానికే, కరెంట్ ఇవ్వడానికి, డ్రైనేజీ వ్యవస్థ, నీళ్లు వంటి బేసిక్ వసతులు కల్పించడానికే నీ అంతట నువ్వే ఎకరాకు రూ.2 కోట్లు ఖర్చు అవుతుందని సెంట్రల్ గవర్నమెంట్‌కు, బ్యాంకులకు డీపీఆర్‌లు ఇచ్చావు. ఈ లెక్కన 50 వేల ఎకరాలకే లక్ష కోట్లకు దిక్కులేదు అనుకుంటే... మరో 50 వేల ఎకరాలు అని చెప్పి మళ్లీ భూ సమీకరణ చేపడుతూ... లక్ష ఎకరాల అమరావతి అని చెబుతున్నావు. ఈ లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లతో నీవు నిరంతరం రోడ్లు వేయడం, కరెంట్ ఇవ్వడం, డ్రైనేజీ పనులు చేస్తూనే ఉంటావు. నిరంతరం నీళ్లు ఇచ్చేందుకే అవస్థలు పడుతుంటే ఇక రాజధాని ఎప్పుడు వస్తుంది? ఎన్ని దశాబ్దాలు పడుతుంది? ఇప్పటికే 12 ఏళ్లు అయిపోయింది. 2014 నుంచి ఇప్పటి వరకు ఏమీ లేదు. ఇంకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదు. డబ్బంతా రోడ్లకే, కరెంట్, నీళ్లకే ఖర్చు అవుతుంది. ఆ రెండు లక్షల కోట్ల విలువ దశాబ్దాలకు రూ.4 లక్షల కోట్లు అవుతుందో, ఇంకా ఎంత అవుతుందో తెలియదు. చివరికి 12 ఏళ్ల తర్వాత కూడా రాష్ట్రానికి రాజధాని లేదు. ఇంకా 20 ఏళ్ల తర్వాత కూడా అదే పరిస్థితి ఉంటుంది. అయ్యా చంద్రబాబు ఇది మానుకో. ఆ రెండు లక్షల కోట్లలో 10 శాతం ఖర్చు చేస్తే చాలు.

ప్లాన్-ఏ వద్దన్నారు..ప్లాన్-బీపై ఎందుకు ఆలోచన చేయడం లేదు? నేను ఇంతకు ముందు రాజధాని విషయంలో మంచి ఆలోచన చెప్పాను. ప్లాన్--ఏ కింద రాష్ట్రంలో అన్నింటి కన్నా పెద్ద నగరం విశాఖపట్నం... అందులో కార్యనిర్వాహక రాజధాని పెడితే ఎలాంటి ఖర్చు అవసరం ఉండదు. శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం అప్పట్లో మనం కర్నూలుకు మాటిచ్చాం, అది నెరవేర్చుతూ అక్కడ న్యాయ రాజధాని పెడుతూ... ఇక్కడే అమరావతిలో శాసన రాజధాని తీసుకువస్తే బాగుంటుందయ్యా అని చెబితే నానాయాగీ చేసి, రాజకీయాలు చేసి అవి వద్దు అన్నారు. సరే పోనీ అది వద్దు. కనీసం ఈ ప్రాంతంలోనైనా నీవు చేసే పనికి రాజధానినే లేకుండా పోతుందయ్యా. ఆ పని చేయకుండా కనీసం ఇక్కడైనా ఆలోచన చేయమని ప్లాన్--బీ కింద మావిగన్ ప్రతిపాదన తెచ్చాం.

**10 శాతం ఖర్చు చేస్తే ఇక్కడే బ్రహ్మాండమైన రాజధాని**

మచిలీపట్నంలో పోర్టు కట్టింది నీవు కాదు చంద్రబాబు, మేం కట్టాం. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పోర్టుకు భూసేకరణ చేపట్టాం. మన హయాంలోనే అనుమతులు తీసుకువచ్చాం. మన హయాంలోనే ఫైనాన్షియల్ క్లోజర్ చేశాం. అప్పట్లోనే బ్యాంకులతో నీట్‌గా టైఅప్ చేసి వర్క్ 30--40 శాతం కూడా పూర్తి చేశాం. ఆ పోర్టు పూర్తవుతుంది. మచిలీపట్నం నుంచి విజయవాడకు 70 కిలోమీటర్లు, విజయవాడ నుంచి గుంటూరుకు 40 కిలోమీటర్లు. మొత్తం ఈ 110 కిలోమీటర్లు హైవే ఉంది. విజయవాడలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది. మచిలీపట్నంలో పోర్టు వస్తుంది. ఈ హైవేకు అటుఇటుగా అమరావతిలో కట్టే బిల్డింగ్‌లు ఇక్కడ కడితే బాగుంటుంది. మచిలీపట్నం నుంచి (మా), విజయవాడ నుంచి (వీ), గుంటూరు నుంచి (గన్) అంటూ మావిగన్ ప్రతిపాదన చేశాం. ఈ 110 కిలోమీటర్ల ఎకనామిక్ కారిడార్‌ను క్యాపిటల్ కారిడార్‌గా డిక్లేర్ చేసి, ఆ కట్టే బిల్డింగ్‌లు ఇక్కడ కట్టండి. రెండు లక్షల కోట్లలో 10 శాతం ఇక్కడ ఖర్చు చేసి రోడ్లకు కనెక్టివిటీ ఇస్తే చాలు, బ్రహ్మాండమైన రాజధాని ఇక్కడే తయారు అవుతుంది. డే వన్ నుంచే రాజధాని వస్తుంది. ఒక గ్రోత్ ఇంజన్ తయారవుతుంది. కనీసం 20 ఏళ్ల తర్వాత అయినా మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎక్కడికక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదు. మావిగన్‌లోనే ఉద్యోగాలు దొరుకుతాయి అని చిలుకకు చెప్పినట్లు చెప్పినా, చంద్రబాబు ఒప్పుకోవడం లేదు.

**జగన్ ఏం చెప్పినా ఆహా అంటున్నారు..**

మనమంతా బాగా, లౌక్యంగా చెప్పినా గానీ ఆహా అంటున్నాడు. ఎందుకు అహా... ఎందుకు వద్దు... కారణం అక్కడ రెండు లక్షల కోట్లలో మొబిలైజేషన్ వర్కుల పేరుతో 8 శాతం కమిషన్లు తీసుకోవచ్చు. మావిగన్‌లో ఈ ఆదాయాలు ఉండవు కదా. కాబట్టి మావిగన్ వద్దు. అమరావతిలో కాంట్రాక్టర్లు ఎవరు అంటే ఒకడు ఈనాడు రామోజీరావు వియ్యంకుడు రఘు (ఆర్‌జీవీ), ఇంకొకరు బీఎస్ఆర్ (బల్క్ శ్రీనివాసరావు). వీరు చంద్రబాబు బినామీలు. అమరావతి కాంట్రాక్టర్లు అంతా వీళ్లే. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. అందుకనే మావిగన్ అంటే ఆహా... వైయస్ జగన్ ఏం చెప్పినా ఆహా అంటున్నారు.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

- మొదటి పేజి తరువాయి

కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వివిధ నగరాలకు ఔటర్ కారిడార్లు**

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

**రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి**

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్ఠంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రిడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ**

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

**పోర్టుల అనుసంధానమే లక్ష్యం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

**ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం**

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు.

ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-దోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు**

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు..

హైదరాబాద్‌లోని సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో హోండా కారును వేగంగా నడిపిన ఒక డ్రైవర్, రోడ్డు మీద నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీద వెళుతున్న మరో ఇద్దరు యువకులను ఢీకొట్టి 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకుని వెళ్లాడు. ఆ తర్వాత కారు పల్టీ కొట్టింది.

ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచి వెళుతున్న యువకుడు కూడా ఈ ఘటనలో మృతి చెందాడు. కాలేజీ విద్యార్థులు కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు..

- మొదటి పేజి తరువాయి

హెచ్చరించింది. అంతేకాకుండా, ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని మరోసారి దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించింది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య రెండు వారాల పాటు యుద్ధ విరమణ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలను సురక్షితంగా కొనసాగించడం ప్రధాన షరతు. అయితే, ఈ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని, అక్కడి హెజ్బొల్లా బలగాలపై తమ సైనిక చర్యలు యథావిధిగా కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అన్నట్లుగానే, లెబనాన్‌పై, ముఖ్యంగా రాజధాని బీరట్‌లోని నివాస, వాణిజ్య ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది. ఈ దాడుల్లో డజన్ల కొద్దీ పౌరులు మరణించగా, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఇజ్రాయెల్ చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించడమేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మండిపడ్డారు. దాడులు ఇలాగే కొనసాగితే తాము ఒప్పందం నుంచి వైదొలగాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు, తమ అనుమతి లేకుండా హర్మూజ్ జలసంధిలోకి ప్రవేశించే ఏ నౌకనైనా ధ్వంసం చేస్తామని ఇరాన్ సాయుధ దళాలు ప్రకటించాయి. ఇటీవల ఇరాన్ ఈ జలసంధిని నిరోధించినప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. తాజా పరిణామం మళ్లీ అదే ఆందోళనకు దారితీస్తోంది. వాస్తవానికి పాకిస్థాన్‌లో శాశ్వత శాంతి చర్చలు జరపాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ❍

అయితే, హర్మూజ్ జలసంధిపై పూర్తి సైనిక ఆధిపత్యం తమకే ఉండాలని, దాని ద్వారా ప్రయాణించే నౌకల నుంచి రుసుము వసూలు చేసే హక్కు కల్పించాలని ఇరాన్ కొత్త డిమాండ్లను తెరపైకి తెచ్చింది. కానీ అమెరికా, ఇజ్రాయెల్ మాత్రం ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని స్పష్టం చేస్తున్నాయి. ఈ పరస్పర విరుద్ధ వైఖరులతో మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. హర్మూజ్ జలసంధి భద్రతపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# 'మై టీడీపీ యాప్' టాప్ పెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

కష్టపడి పనిచేసే వారిని గుర్తించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, 'మై టీడీపీ యాప్'ను సమర్థవంతంగా వినియోగిస్తున్న టాప్ 10 పెర్ఫార్మర్స్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ ఆత్మీయ భేటీ జరిగింది. ఈ సందర్భంగా లోకేశ్... పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ నేపథ్యం, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ, సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్న కార్యకర్తల సేవలను ఆయన అభినందించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, వారి శ్రమను ఎన్నటికీ విస్మరించబోమని లోకేశ్ భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇలాగే పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మంత్రి లోకేశ్ తో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నారా లోకేశ్ 87వ రోజు ప్రజాదర్బార్... సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దక్షిణ కోస్తా రైల్వే ఏర్పాటు నేపథ్యంలో విజయవాడలోని లోకో పైలట్ల గ్యాలా డిపోను తరలించవద్దని సిబ్బంది మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. కోవిడ్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకునేందుకు రీప్లేస్‌మెంట్ వాహనాలను ఇప్పించాలని హైర్ బస్సుల యజమానులు కోరారు. కర్నూలు జిల్లా, గూడెంపాడుకు చెందిన ఎస్. చిన్న శివమ్మ అనే మహిళ తన వారసత్వ ఆస్తి అయిన 2.63 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేశారని, దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మంత్రిని అభ్యర్థించారు. ప్రజలు సమర్పించిన వినతులను సావధానంగా విన్న లోకేశ్, వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య' అని పేరు పెట్టుకోండి

- మొదటి పేజి తరువాయి

ఇటు మీడియా సంస్థల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్ విసిరారు. వందేళ్లయినా పూర్తికాని అమరావతి పేరుతో కేవలం దోపిడీ చేస్తున్నారని, రాష్ట్రం అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కొత్త ప్రతిపాదన తెచ్చారని సమర్థించారు. "ఒకవేళ మావిగన్ నచ్చకపోతే ఆ ప్రాంతానికి అయోధ్య అని పేరు పెట్టుకోండి, కానీ దోపిడీ మాత్రం ఆపండి" అని అన్నారు. ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు రాధాకృష్ణ తక్షణమే క్షమాపణలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. కాశీకి వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 4 లక్షల కోట్లు అప్పు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎందుకు బయటపెట్టడం లేదని అడిగారు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. అమరావతిలో రాధాకృష్ణ 'బ్యాచ్' ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను తగ్గించుకోండి

దేశీయ విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను 25 శాతం మేర తగ్గించుకోవాలని దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విమానయాన సంస్థలకు మూడు నెలల పాటు ఈ తగ్గింపులు అందించాలని సూచించింది. ఇరాన్, అమెరికా యుద్ధం నేపథ్యంలో, దేశీయ విమాయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా సంస్థలు భారీ నష్టాలు చవిచూశాయి. దీనితో, విమానాశ్రయాలు వసూలు చేసే కొన్ని ఛార్జీలను తగ్గించేలా చూడమని ఆయా విమానయాన సంస్థలు కేంద్రాన్ని కేంద్రాన్ని కోరాయి. ఈ క్రమంలో కేంద్రం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్స్ ఎకనమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఆదేశాలపై స్పందించింది. ఈ తాత్కాలిక ఛార్జీల తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 08 పెన్ పవర్.** మండలంలో గల రేగిడి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను బుధవారం నాడు ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు,పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి అలాగే విద్యార్థినిలు చదువు పట్ల చూపిస్తున్న శ్రద్ధను చూసి ఎమ్మెల్యే తోక జగదీశ్వరి ఉపాధ్యాయులను అభినందించారు.నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.పాఠశాలల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి.స్వాతి,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఐ జయలక్ష్మి.ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మంచినీటి సమస్యకు పరిష్కారం

**11 వ వార్డులో వేసవి నీటి ఎద్దడి కి చర్యలు బోర్ వెల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 8**:గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 11వ వార్డు లో మంచినీటి సమస్యపై దృష్టి సారించిన ఎమ్మెల్యే.ప్రియదర్శని కాలనీలో సింటెక్ ట్యాంక్ ఏర్పాటు,పార్వతి నగర్ లో మంచినీటి బోరు వేయించారు,ఈ రెండింటిని ఎమ్మెల్యే గారు ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, ప్రారంభించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకి గంగరాజు,కృష్ణంరాజు, అచ్యుతరావు.బిజెపి నాయకులు సన్యాసిరావు, జనసేన నాయకులు రామదుగు విక్రమ్ బాబు, సిహెచ్ ఆదినారాయణ రాజు, రంగాల మంగరాజు,కడుపుట్ల చిన్నారావు, పల్లా కృష్ణ, రంగాల కొల్లి ఎర్రాజీరావు, పిట్టా దేవుడు, ప్రేమ్ కుమార్, జనసేన నాయకులు పల్లా నాని, జామి సతీష్, మూది నాగరాజు, మహిళా నాయకురాలు చందక లలిత, మజ్జి లక్ష్మి, సీత, జీవీఎంసీ వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్ శేఖరు, స్థానిక సంఘం ప్రజలు పాల్గొన్నారు,

# 587 కోట్లతో 107 ఫ్రెష్ ప్లాంటేషన్లు స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి బోర్డు గ్రీన్ సిగ్నల్





**విశాఖ ఏప్రిల్ 8:(పెన్ పవర్)**అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈరోజు అమరావతిలోని ఏపీ సీఆర్డీఏ భవనం బ్లాక్ నెంబర్ 3లో నిర్వహించిన బోర్డు సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించి నిర్ణయాలు ఆమోదించారు.
సమావేశానికి రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ అధ్యక్షత వహించగా, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి (xxxx), ఇతర ఐఏఎస్ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. డైరెక్టర్లు బుచ్చ రామ రెడ్డి, ఎం. నాగలక్ష్మి తదితరులు సమావేశంలో హాజరయ్యారు.
ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 587 కోట్ల నిధులతో 107 ఫ్రెష్ ప్లాంటేషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని బోర్డు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను అందించాలని నిర్ణయించారు.
స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని పరిశుభ్రతలో ఆదర్శంగా నిలపడానికి సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# ఎల్పిజి గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరాకై చర్యలు





**గాజువాక :పెన్ పవర్, ఏప్రిల్ 08**
గడచిన 2024 వ సంవత్సరం లో కణితి రోడ్, న్యూ గాజువాక లో గల తిరుమల గ్యాస్ ఏజెన్సీ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ లైసెన్స్ ను సస్పెండ్ చేసినందువలన అందలి రిజిస్టర్డ్ కన్స్యూమర్స్ ను 4- ఐ ఓ సి ఎల్ ఎల్పిజి ఏజెన్సీ లకు 1) మణికంఠ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, ( గాజువాక )2) జయ స్కంద ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, వై జంక్షన్, భరత్ నగర్, గాజువాక, 3) హయగ్రీవ కృష్ణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ( షీలా నగర్ ) మరియు 4) శ్రీ వెంకట సాయి గణేష్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, మల్కాపురం, ములగాడ మండలం లకు టాగ్ ఆన్ చేయడం జరిగిందని తెలిపారు.
షీలానగర్ లో ఉన్న హయగ్రీవ కృష్ణ, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారి కార్యాలయం ను వినియోగదారుల సౌకర్యార్థము కణితి రోడ్, వుడా కాలనీ, చిన గంట్యాడ జంక్షన్, కుంచ మాంబ టెంపుల్ వద్ద ఏర్పాటు చేయబడినదిని. వినియోగదారులు ఇక్కడ వారి కార్యాలయం లో ఫోన్ నెంబర్ 8247717985 నందు సంప్రదించాలని. వారు గ్యాస్ బుకింగ్,రీఫిల్ డెలివరీ డేట్ ఎంక్వయిరీ మరియు ఈ కేవైసీచేయించు కోగలరు అని సి. శ్రీహరి, సహాయ సరఫరా అధికారి, సర్కిల్ 3 గాజువాక కోరారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావుకు ఘన సన్మానం






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ జిటిడబ్ల్యూ హెచ్ బాలికల ఆశ్రమ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేసే చల్లంగి సన్యాసిరావు మార్చి 31వ తేదీన పదవి విరమణ పొందారు. ప్రస్తుతం ఆయనను పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పరామర్శించి ఘనంగా సన్మానించి సత్కరిస్తున్నారు.ఇందులో భాగంగా నర్సీపట్నం ఎస్టి ఎంప్లాయిస్ యూనియన్ తరపున సమ్మిరెడ్డి ధనార్జున్, ధర్మరాజు,రొబ్బ రామారావు, కృష్ణమయ్య, సువర్ణ రాజు, సత్యనారాయణ, బాలకృష్ణ ఆయన స్వగృహానికి వెళ్లి ఘనంగా సత్కరించారు. పదవి విరమణ పొందిన అనంతరం ఆయన జిటిడబ్ల్యూహెచ్ స్కూల్ కు వెళ్లగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయనకు మరలా ఘన వీడ్కోలు పలికారు. పలువురు టీచర్లు ఆయనకు పాదాభివందనం చేసి ఆయన ఆశీస్సులు పొందారు. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావు మంత్రముగ్ధులయి కృతజ్ఞతలు తెలిపారు.




# చెరువులు పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల నిల్వలు పెంచాలి......





**దూమా పీడి సిహెచ్ నిర్మలాదేవి.....**

**నాతవరం, పెన్ పవర్ (ఏప్రిల్ 08):** చెరువులు పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల నిల్వలు పెంపొందించడమే జలధార-జలహారతి ముఖ్య ఉద్దేశ్యమని డూమా పిడి సిహెచ్ నిర్మలాదేవి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ కార్యాలయంలో జలదార - జలహారతి కార్యక్రమంపై వీఆర్పీలు,పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ సిబ్బంది, నీటిసంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డూమా పీడి సీహెచ్.నిర్మలాదేవి హాజరై 2026-27 సంవత్సరానికి ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులతో గ్రామాల్లోని చెరువుల అభివృద్ధి, నీటి వృథా నివారణకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, బడ్జెట్ అంచనాలపై చర్చించారు.ఈ సందర్భంగా డూమా పీడీ నిర్మలాదేవి మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల నిల్వ పెంపొందించడమే కాకుండా,వ్యవసాయానికి నీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడైతే భూగర్భ జలాలు 6 మీటర్ల నుంచి ఉన్నచోట దానిని రానున్న 100 రోజులలో చేసేటటువంటి కార్యక్రమాల ద్వారా 3 మీటర్ల వరకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ వంద రోజులలో మొదటి 6 తేదీ నుండి 15వ తేదీ వరకు వివిధ రకాల పనులు ద్వారా భూగర్భ జలాల పెంపుదలకు కావలసిన పనులు గుర్తించడం జరుగుతుంది అన్నారు. తదుపరి ఐదు రోజులపాటు ఈ కార్యక్రమంలో గుర్తించిన పనులు అన్నింటిని వివిధ శాఖల ద్వారా మంజూరుకు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,ఎంపీడీవో ఎం.సత్యసాయి శ్రీనివాస్,ఏపీవో కొండాజీ,ఎస్ఆర్ఆఎస్ ఈసీ రాధిక, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం,గన్నవరం బ్యాంక్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసిదేముడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడయ్య, ఇరిగేషన్ ఏఇ శ్యామ్కుమార్,మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు,తాండవ డిసి నెంబర్ పారుపల్లి దాసు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు, నీటి సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కిమిడి రామ్ మల్లిక్ నాయుడు : లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి జవీ=ఖీ చెక్కుల పంపిణీ



**పెన్ పవర్ చీపురుపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 08.** గరివిడి మండలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువ నాయకులు శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు.

ఈ సందర్భంగా రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆపద సమయంలో అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఈ నిధులను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

అత్యధిక మొత్తంలో సహాయం అందడంతో లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి, ఇంటి వద్దకే వచ్చి చెక్కులు అందజేసిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు గారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సారి పాక సురేష్ బాబు, విజయనగరం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పైల బలరాం, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్ల మండలంలో మానవత్వం చాటుకున్న కిమిడి రామ్ మల్లిక్ నాయుడు : లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి జవీ=ఖీ చెక్కుల పంపిణీ



**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ ఏప్రిల్ 08.** గుర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువ నాయకులు శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు.

ఈ సందర్భంగా రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆపద సమయంలో అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఈ నిధులను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

నేడు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు:

దాసరి సూరమ్మ: రూ. 1,42,290/-

దాసరి గోవింద్: రూ. 66,900/-

కరిమజ్జి పెంటమ్మ: రూ. 43,364/-

మీసాల అప్పలనాయుడు: రూ. 1,42,862/-

**మొత్తం 3,95,416 రూపాయలు అందించారు**

అత్యధిక మొత్తంలో సహాయం అందడంతో లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి, ఇంటి వద్దకే వచ్చి చెక్కులు అందజేసిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10న విద్యుత్ సరఫరా అంతరాయం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8:** పాడేరు డివిజన్ పరిధిలోని జీకే వీధి,జి. మాడుగుల మండలాల్లో ఈ నెల 10వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.జి. మాడుగుల సబ్ స్టేషన్ పరిధిలో పాడేరు నుంచి జి. మాడుగుల మండలానికి విద్యుత్ సరఫరా చేసే 33 కేవీ లైన్‌కు మరమ్మత్తులు చేపట్టనున్న నేపథ్యంలో ఆ మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలగనుంది. అలాగే చింతపల్లి నుంచి జీకే వీధి మండలానికి విద్యుత్ అందించే 33 కేవీ లైన్ మరమ్మత్తుల కారణంగా జి.కే. వీధి మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా విద్యుత్ నిలిపివేయబడుతుంది. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# కేజీహెచ్ సమీపంలో 'గాటోస్ కేఫ్' ప్రారంభం



మహిళా స్వావలంబనకు నూతన దిశ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** నగరంలోని కేజీహెచ్ భావనగర్ వార్డ్ ఎదురుగా "గాటోస్ కేఫ్" పేరుతో కొత్త రెస్టారెంట్‌ను విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే బుధవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్డిఏ సహకారంతో స్వయం సహాయక సం ఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే భాగంగా ఈ కేఫ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ద్వారా పేదరి క నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

జిల్లా సమాఖ్య సహకారంతో "గాటోస్ కేఫ్", అర కు కాఫీ కేఫ్, మిల్లెట్ కేఫ్ వంటి ఆహార కేంద్రాల ఏర్పాటు ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కు దోహదపడుతున్నామని తెలిపారు. పెందుర్తి మండలం శివరామ గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు బైలపూడి లక్ష్మి ఈ కేఫ్‌ను నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

కేజీహెచ్‌కు వచ్చే రోగులు, వారి బంధువులకు సరసమైన ధరల్లో శుభ్రమైన మరియు నాణ్య మైన ఆహారం అందించడం ఈ కేఫ్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఉదయం కాఫీ, టీ, అల్పాహారం నుంచి మధ్యాహ్న భోజ నం, సాయంత్రం మాక్టెయిల్ పానీయాల వరకు వివిధ వంటకాలు అందుబాటులో ఉంటాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , కేజీహెచ్ సూప రింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లక్ష్మీపతి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ రమణ, జిల్లా సమాఖ్య సభ్యులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల మధ్య శాంతి కోసం



వాసుపల్లి అర్ధరాత్రి పాదయాత్ర

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావర ణం నేపథ్యంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అర్ధ రాత్రి శాంతియాత్ర నిర్వహించారు. అమెరికా ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం రాత్రి పాతనగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రార్థనలు నిర్వహించిన అనంత రం, ఆసీలమెట్ట శ్రీ సంపత్ వినాయక ఆలయం వరకు చెప్పులు లేకుండా కాలినడకన పాదయా త్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణుల తో పాటు వివిధ మతాలకు చెందిన ప్రజలు పాల్గొనడం విశేషం.

ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, ఒక దేశాన్ని నాశనం చేయడం అంటే ప్రపంచ వినా శనానికి దారితీస్తుందని హెచ్చరించారు. అణ్వా యుధాల బెదిరింపులు మానవాళికి ప్రమాదకర మని, అణుయుద్ధం జరిగితే ప్రపంచం తీవ్ర నష్టా న్ని చవిచూడాల్సి వస్తుందని అన్నారు. అమెరి కా తన ఆధిపత్యాన్ని చూపించేందుకు ఇతర దేశాలను బెదిరించడం తగదని విమర్శించారు.

ఇరాన్‌పై దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలపై స్పందిస్తూ, ఆ నిర్ణ యాన్ని వెనక్కి తీసుకోవాలని తాను ఈ పాద యాత్ర ద్వారా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పది రోజుల కాల్పుల విరమణపై హర్షం

ఇదే సమయంలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై దాడిని నిలిపివేస్తూ పది రోజుల కాల్పు ల విరమణ ప్రకటించారని సమాచారం రావడం తో వైసీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో ఈ ఉద్రిక్తతలు పూర్తిగా తగ్గి శాంతి నెలకొనాలని వాసుపల్లి ఆకాంక్షించారు.ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాల నాయకులు ముందు కు రావాలని, యుద్ధాలను నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వార్డ్ ప్రతి నిధులు, యువజన నేతలు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త దిలీప్ కుమార్రేతో

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భేటీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు, సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్య వంశీకృష్ణ శ్రీనివాస్ ఒడిశాకు చెందిన రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి మరియు ప్రముఖ మే ఫేర్ హోట ల్స్ యజమాని దిలీప్ కుమార్రే ని మర్యాద పూర్వకంగా కలిశారు.నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో, ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి ఆయనను సత్కరించారు. అనంతరం పలు సామాజిక, రాజకీయ మరియు అభివృద్ధి అంశాలపై ఇద్దరూ సానుకూలంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఇతర ప్రముఖ నాయకులు కూడా పాల్గొన్నారు.

# కేసుల్లో పట్టుబడిన మద్యం బాటిల్స్ ధ్వంసం

# ఇంకా పాత ముద్దాయిలు 37 మంది బైండోవర్

**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్ 08:** సాలూరు పట్టణ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇదివరకు నమోదు చేసిన కేసులలో 37 మంది పాత ముద్దాయిలను పట్టణ తహసీల్దార్ ఎం.సురేష్ ముందు హాజరుపరచి బైండోవర్ చేసామని ఎక్సైజ్ సీఐ దాస్ బుధవారం తెలిపారు.అలాగే జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెంటండెంట్ సంతోష్ కుమార్ ఇంకా ఈఎస్టీఎఫ్ టీం అలాగే బిఎంపీపి,ఎక్సైజ్ స్టేషన్ టీం ఆధ్వర్యంలో టౌన్ లో ఉన్న ఎరుకుల వీధిలో రైడ్ చేసామని ఒక కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు.అంతేకాకుండా పాత 18 బెల్ట్ కేసుల్లో ఉన్న 95 మద్యం బాటిల్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేసామని తెలియజేశారు. సాలూరు ఎక్సైజ్ ఎస్.ఐ రవిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



## మ్యుటేషన్స్ త్వరగా పూర్తిచేయాలి

- పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగంగా జరగాలి -- జేసీ సేధు మాధవన్


**విజయనగరం టౌన్, పెన్ పవర్, ఏప్రిల్ 8:** జిల్లాలో పట్టాదారు



పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్స్ వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాసు పుస్తకాలు, రీసర్వే, 22 ఏ భూములు, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్, ఎస్.ఐ.ఆర్, సెన్సస్ తదితర రెవెన్యూ అంశాలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.. ఒక్క తప్పుకూడా లేకుండా పాసుపుస్తకాలను రూపొందించాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మ్యుటేషన్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రెవిన్యూ రికార్డులు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించిన గ్రామాల్లో పట్టాదారు పాసుబుక్ లలో లోపాలు సరిదిద్ది నూరుశాతం తప్పులు లేని పుస్తకాలు భూ యజమానులకు అందించాలని తెలిపారు. పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలలో వచ్చిన అర్జీ లను త్వరగా పరిష్కారం చేయాలని, రీ ఓపెన్ అయిన అర్జీ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్జీదారునితో మాట్లాడాలన్నారు. జాయింట్ ఎల్ పి ఎం సమస్యను జూన్ లోగా పరిష్కరించాలని, రికార్డు లు సరిచేయాలని తెలిపారు. రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన పిటీషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమానికి సంబంధించి మ్యాపింగ్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.

# నిర్మాణాల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరి





ఉల్లంఘిస్తే కఠిన చర్యలు మంత్రి వాసంశెట్టి సుభాష్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08:** విశాఖపట్నం జిల్లాలో జరుగుతున్న భవన ని ర్మాణ పనుల్లో భద్రతా నిబంధనలు కచ్చి తంగా పాటించాల్సిందేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.బుధవారం జిల్లాలోని పలు నిర్మాణ ప్రదేశాల్లో మంత్రి ఆకస్మి క తనిఖీలు నిర్వహించారు. ఎండాడలో ఎం.కె. వన్ ప్రాజెక్ట్, సాగర్ నగర్‌లో బూరుగుపల్లి సాగర్ నిర్మాణాలు, మధురవాడ ఐటీ సెజ్ పరిధిలో నార్త్ స్టార్ గోల్డెన్ వాలీ సంస్థ పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యక్షం గా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.తనిఖీల్లో అనేక లోపాలు బయటప డినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా కార్మికుల కు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, ముఖ్యం గా బాత్రూమ్‌లు అందుబాటులో లేకపోవడం గమనించామని చెప్పారు. కొన్ని ప్రదేశాల్లో బా త్రూమ్‌లు ఉన్నప్పటికీ వాటిని వినియోగానికి అనుమతించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు.అలాగే మాస్క్‌లు, గ్లౌజ్‌లు, హెల్మెట్లు, సేఫ్టీ బూట్లు వంటి భద్రతా పరికరాలు చాలా చోట్ల వినియోగంలో లేవని గుర్తించినట్లు తెలిపారు. సిమెంట్, ధూళి మధ్య పనిచేసే కార్మికుల ఆరోగ్యానికి ఇది ప్ర మాదకరమని హెచ్చరిస్తూ, భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని అధికారు లకు, యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశా రు.సెస్ చెల్లింపుల్లో కూడా పెద్ద ఎత్తున ఉల్లం ఘనలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. కొన్ని సంస్థలు కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్ప టికీ చెల్లించకుండా పనులు కొనసాగిస్తున్నాయ ని, ఇది చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. కార్మికు ల రిజిస్ట్రేషన్ విషయంలో నిర్లక్ష్యం ఉందని పే. ర్కొంటూ, కేవలం రూ.110తో జీవితకాల నమో దు చేసుకుని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందవ చ్చని వివరించారు.ప్రసూతి సహాయం, వివాహ సహాయం, అంత్యక్రియల ఖర్చులు, సహజ మరణ పరిహారం వంటి పథకాలు కార్మికులకు అందుబాటులో ఉన్నాయని మంత్రి గుర్తు చేశా రు. ఈ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా యాజమాన్యాలు, అధికారులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు.

నిర్మాణ సంస్థలు కార్మికుల నమోదు, సెస్ చెల్లిం పులు, భద్రతా నిబంధనలు, ప్రాథమిక సౌక ర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం వహిం చరా దని మంత్రి స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జున రావు బాబ్జీ, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, జిల్లా డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు





ఏబీఎన్ రాధాకృష్ణపై వైఎస్సార్సీపీ నిరసన

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వైఎస్సా ర్సీపీ నేతలు విశాఖపట్నంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్సీపీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురా లు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ మరి యు నాయకుల కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని నేతలు పేర్కొన్నారు. చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకుండా మరింత దిగజారిన వ్యాఖ్యలు చే యడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరు ద్ధమని విమర్శించారు. విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె.రాజు ఆధ్వర్యంలో పోర్టు హా స్పిటల్ జంక్షన్ సమీపంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఈ నిరసన చేపట్టారు. రీజ నల్ కోఆర్డినేటర్లు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, పీఏసీ సభ్యుడు తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రి బాలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అలాగే వాసుపల్లి గణేష్ కుమా ర్, కరణం ధర్మశ్రీ, పేట్ల ఉమాగణేష్, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు వంటి నాయ కులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మేయర్లు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాధాకృష్ణ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని మహిళలకు బహిరం గ క్షమాపణ చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సోలార్ ప్యానల్ ఉచిత విద్యుత్ పంపిణీకై కసరత్తు



**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 08:** జివియంసి 75 వ వార్డ్ లో ఉన్న ఎస్సీ కాలనీ లలో ఉన్న లబ్ధిదారులుకు సోలార్ ప్యానెల్ ద్వారా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా పథకం త్వరలో గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. పెదగంట్యాడ ఎలక్ట్రికల్ ఎఇ రాజేంద్ర ప్రసాద్ దుర్గావానిపాలెం గ్రామంలో లబ్ధిదారులు ఇళ్లను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, 75వ వార్డ్ అధ్యక్షుడు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, బూత్ ఇన్చార్జి మొల్లి మురళి, యలమంచిలి శ్రీను, పెద గంట్యాడ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా విశ్వేశ్వరాయ నగర్



**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 08:** జీవీఎంసీ 71 వ వార్డు విశ్వేశ్వరాయ నగర్ లో జోనల్ కమిషనర్ శేషాద్రి నాయుడు విస్తృతంగా పర్యటించారు. కాలనీ ప్రతినిధులతో జోనల్ కమిషనర్ శేషాద్రి నాయుడు వార్డులో పరిశీలించి పలు సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా శేషాద్రి నాయుడు మాట్లాడుతూ గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో వార్డులో పర్యటిస్తున్నట్లు తెలిపారు. వార్డులో పిల్లలు ఆడుకోవడానికి బాక్స్ క్రికెట్, నూతనంగా కల్వర్టులు, బీటి రోడ్లు నిర్మాణం,పార్క్ అభివృద్ధికి నమూనాను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. చీకటిగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్తు లైట్లును వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో జోనల్ కమిషనర్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## సీలేరు జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం- ప్రిన్సిపల్ శంకర్రావు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8:** సీలేరు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల దరఖాస్తులు స్వీకరణకు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ శంకర్రావు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, కళాశాలలో సిఇసి, హెచ్ఈసి గ్రూపులలో 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తికరులు ఏప్రిల్ 1 నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలలో అధ్యాపకులచే ఉత్తమ విద్యతో పాటు డిజిటల్ క్లాసులు కూడా ప్రత్యేకంగా నిర్వహించబడుతున్నాయి. జాయిన్ అయిన అర్హులైన విద్యార్థులు ప్రభుత్వం నుంచి తల్లికి వందనం పొందే అవకాశాన్ని కూడా పొందుతారని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే, భోజన వసతి సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చామగడ్డ బ్రిడ్జి పనుల పర్యవేక్షణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలోని చామగడ్డ గ్రామంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు పరిశీలించారు. ట్రైబల్ వెల్ఫేర్ డి.ఈ.ఈ రఘునాధ రావు నాయుడుతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ఈ బ్రిడ్జి పూర్తయితే చామగడ్డ నుంచి అమ్మవారి దారకొండ పంచాయతీలకు వెళ్లే ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఏ.ఈ.ఈ యాదకిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముర్ల కోటేశ్వరరావు, గాబ్రియేలు, గ్రామస్తులు లక్ష్మణరావు, వర్క్ ఇన్స్పెక్టర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం బాల్య వివాహాలపై అవగాహన






- మహిళల రక్షణ భద్రత వ్యక్తిగత పరిశుభ్రత సేఫ్టీ కిట్ పంపిణీ కార్యక్రమం
- విప్రో కేర్,వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 8:** విప్రో కేర్ మరియు వాసవ్య మహిళా మండలి సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఆరిలోవ సంతపాలెం ప్రాంతాలలో మహిళలకు కిషోర్ బాలికలకు వ్యక్తిగత భద్రతా రక్షణ, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిశోర బాలికలు మరియు మహిళలకు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. మహిళల రక్షణ పద్ధతులు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన టోల్-ఫ్రీ నంబర్లు, పోషకాహారం (న్యూట్రిషన్) ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణపై సంతపాలెం సచివాలయం
మహిళా పోలీస్ ఈ శారద, వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ కె వి. పార్వతి.అంగన్వాడి టీచర్ తులసి.సహాయకురాల విజయ,కమ్యూనిటీ
మహిళలు బాలికలు పాల్గొన్నారు.

## చింతపల్లిలో అందుబాటులోకి ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ సేవా కేంద్రం






**చింతపల్లి,పెన్ పవర్, ఏప్రిల్ 8:** గిరిజన మారుమూల గ్రామాల్లో సైతం ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ సేవలు అందించాలన్న లక్ష్యంతో చింతపల్లిలో పూర్తిస్థాయి సేవా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ హెడ్ దనిమిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. చింతపల్లిలో బుధవారం సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎయిర్టెల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్న పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు ఖాతాదారుల సమస్యలు పరిష్కరించేందుకు పూర్తిస్థాయి సేవా కేంద్రం లేదన్నారు. జిల్లాస్థాయిలో అందరికీ ఉపయోగపడేలా ఈ సేవ కేంద్రం పనిచేస్తుందన్నారు. స్థానిక బిజినెస్ కరస్పాండెంట్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో సేవ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎయిర్టెల్ బ్యాంకింగ్ సంబంధించిన ఖాతాదారులు ఏ సమస్య ఉన్నా ఈ సేవా కేంద్రాన్ని సంప్రదిస్తే సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా కొత్తగా ఐదు నిమిషాల్లో ఖాతా తెరిచేందుకు వీలుందన్నారు. ఈ సేవా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సేవా కేంద్రం అందుబాటులోకి రావడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ టెరిటరీ మేనేజర్ రాసేల ప్రసాద్, మండల బిజినెస్ డెవలప్మెంట్ వి కృష్ణ, బిజినెస్ కరస్పాండెంట్ రీమల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఆధునిక గ్రంథాలయ భవనానికి విజ్ఞప్తి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** నగరంలోని వేలాది మంది విద్యార్థులు, నిరు ద్యోగ యువత మరియు పాఠకులకు సేవలం దిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయం కు తగిన భవన వసతి కల్పిం చాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, కమీషనర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్‌లను కలిసి వినతి పత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ప్రస్తుతం జిల్లా కేంద్ర గ్రంథాలయం మరి యు సంస్థ కార్యాలయం ప్రైవేట్ అద్దె భవనాల్లో పరిమిత వసతులతో కొనసాగుతున్నాయని తెలిపారు. సరిపడ స్థలం లేకపోవడంతో విలు వైన పుస్తకాల భద్రతకు, పాఠకులకు సౌకర్యవం తమైన పఠన వాతావరణం కల్పించడంలో ఇ బ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.
అలాగే, విశాఖపట్నం నగరం ఐటీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఆధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థు లు తాజా సమాచారాన్ని సులభంగా పొందేలా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. వి ఎం ఆర్ డి ఏ పరిధిలో సుమారు 5,000 చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనాన్ని కేటాయిస్తే, ప్రభుత్వ జీవో ఎంఎస్ నంబర్ 37 ప్రకారం నిర్ణీత అద్దె చెల్లించేం దుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నగర విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రశాంతమైన, సౌకర్యవంతమైన చదువు వాతా వరణం కల్పించేందుకు వి ఎం ఆర్ డి ఏ అధికా రులు సానుకూలంగా స్పందించాలని సతీష్ కుమార్ కోరారు. ఆధునిక గ్రంథాలయ భవనం ఏర్పాటుతో నగరంలోని విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

## పేదలు పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి సంధ్యారాణి



**సాలూరు ఏప్రిల్ పెన్ పవర్08:** పేదలు పాలిట పెన్నిధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గిరిజన శాఖ మంత్రి జి సంధ్యారాణి. తన నివాస గృహము వద్ద బుధవారం ఉదయం సీఎం సహాయ నిధి నుండి 9 లక్షల 87 వేల 512 రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు గుండె ఆపరేషన్కు సిజరీన్ కు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేశారని అన్నారు. సాలూరు పట్టణంలో హల్లు ఈశ్వరరావు లక్షల 65 వేల రూపాయలు జమ్ము. రాము 8 వేల రూపాయలు. భక్త పద్మావతి 32 వేల రూపాయలు తాడివలస గుణశేఖర్ 64 వేల రూపాయలు జక్కు రాము 67 వేల రూపాయలు. ప్రదీప్ 3 50 వేల రూపాయలు సాలూరు పట్టణానికి చెందినవారు ఈదిబిల్లి అనురాధ. 60 వేల రూపాయలు జీవన్ పేట.

## నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి ......

* ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ దేవదత్తు....



**నాతవరం,పెన్ పవర్ (ఏప్రిల్ 08):** నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ దేవదత్తు అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పించారు.పంచాయతీ పరిధిలో పైపులైన్లు లీకేజ్ ఉంటే తక్షణమే సమాచార ఇవ్వాలని సూచించారు.ఈ పరీక్షల ద్వారా నీటిలో ఉండే ఫ్లోరైడ్ సమస్య లేకుండా ,ప్రజలు రోగాల బారిన పడకుండా నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలు తాలూకు ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.సత్య శ్రీనివాస్,ఇరిగేషన్ ఏఈ శ్యాం కుమార్, సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థాగత ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి.

* సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ.





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 8.** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఉద్యోగ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశం ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన

ఆయన మాట్లాడుతూ మండలంలో 17 పంచాయితీలు 20 ఎంపీటీసీ స్థానాలకు భారత కమ్యూనిస్టు పార్టీ పోటీ చేయాలని ఈ సమా వేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. అదే క్రమంలో నియోజకవర్గాల పునర్విభజనలో చింతపల్లి నియోజకవర్గాన్ని మళ్లీ పునరుద్ధరించాలని తీర్మానించారు. చింతపల్లి నియోజకవర్గం పునరుద్ధరించబడితే సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, అలా చేసినప్పుడే సత్ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఇప్పటి నుండే ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమితి కాలం నుండి నేటికీ భారత కమ్యూనిస్టు పార్టీ జెండా మండలంలో రెపరెపలాడు తుందని, చింతపల్లి నియోజకవర్గం ఏర్పడితే మళ్లీ శాసనసభలో సిపిఐ పార్టీ జెండా ఎగిరే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, అంజలి శనివారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉంద్ర మల్లేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు గెమ్మెల కుజ్జన్న, చిన్నయ్య దొర, సీదరి రాంబాబు, పాటి కళ్యాణం, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ పనులపై రైతుల ఆందోళన

* గోపాలపట్నం మండలం 89వ వార్డులో సమావేశం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 8 :** స్థానిక విశాఖ నియోజకవర్గం, గోపాలపట్నం మండలం 89వ వార్డులోని గ్రామాల పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు ఈరోజు ఉదయం దారాలమ్మ తల్లి గుడి సమీపంలో, రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్న ప్రాంతం వద్ద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల వల్ల రైతులకు ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. రైల్వే ట్రాక్ నిర్మాణం కారణంగా పంట భూములకు నష్టం, రాకపోకలకు ఇబ్బందులు, సాగునీటి మార్గాల దెబ్బతినడం వంటి అనేక సమస్యలను రైతులు ప్రస్తావించారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతులంతా ఒక తాటిపైకి వచ్చి తమ సమస్యలపై ఏకగ్రీవంగా స్పందించడం హర్షణీయమని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యంగా ముందుకు సాగుతూ, తమ హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించారు. తదుపరి కార్యాచరణలో భాగంగా త్వరలోనే మరో సమావేశం ఏర్పాటు చేసి, తమ సమస్యలను స్థానిక రాజకీయ నాయకులు మరియు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రైతుల ఐక్యతే వారి బలమని, సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి అవసరమని సమావేశంలో స్పష్టమైంది.

# ట్రైకర్ రుణాలు గిరిజన అభివృద్ధికి అభయహస్తాలు.

**ట్రైకర్ రుణాలు మంజూరు చేసిన అరకు ఇంచార్జ్ విజయనగరం జోనల్ ఆర్టిసి రీజనల్ చైర్మన్ సియారి ధోన్ను దొర**





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 8 :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గల స్థానిక మహిళ సమాఖ్య కార్యాలయం వెలుగు కార్యాలయంలో ట్రైకర్ రుణాల లబ్దిబద్దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక వెలుగు ఎపిఎం చెట్టి అప్పయమ్మ ఆధ్వర్యంలో బుధవారం ట్రైకర్ రుణాల మంజూరు నిర్వహించారు. సభ అధ్యక్షులుటిడిపి మండల అధ్యక్షులు శతక బొంజు బాబు అధ్యక్షన ఈ సమావేశాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి టీడీపీ అరకు ఇంచార్జి మరియు విజయనగరం జోనల్ రీజనల్ చైర్మన్ సియారి దొన్ను దొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెలుగు ఎ. పి. ఎం చెట్టి అప్పయమ్మ మాట్లాడుతూ మహిళల అన్ని రంగంలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం ట్రైకర్ రుణాలు ఏర్పాటు చేసిందని ఆమె అన్నారు . ఈ అవకాశాన్ని లబ్ది పొందిన మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు

ఈ సందర్భంగా ఎల్ హెచ్ డి పి ఎం ప్రభాకర్ రావు, మాట్లాడుతూ సున్నా శాతం వడ్డీతో 50% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరిగింది కాబట్టి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఉద్దేశించి సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి ద్వారా పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి కావాలని అయన అన్నారు మహిళలకు ద్వార ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందనిఆయన అన్నారుతమ కూటమి ప్రభుత్వం హయాంలో హుకుంపేట మండలంలో 37 మందికి ట్రైకర్ రుణాలు మంజూర అయిందని ఆయన అన్నారు. అందరూ తమ యూనిట్ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని పేద మరియు మధ్య తరగతి కుటుంబాలు వ్యాపారవేత్తలు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీటీసీ కొమ్మ.రమ్మ,ఉపాధ్యక్షులు లక్కే నాగేశ్వరరావు మజ్జి, ప్రధాన కార్యదర్శి, బొడ్డ శ్యామ్, సీనియర్ నాయకులు పాడి బాలన్న, తాడేపట్టు సూపర్ సర్పంచ్ సోమేలి.లక్ష్మయ్య, టిఎన్ఎఫ్ నాయకులు శంకర్ నాయుడు, అరకు అసెంబ్లీఐ టి డి పి అధ్యక్షులు జన్ని వెంకటరమణ, లకే.నాగేశ్వరావు మజ్జి, హుకుంపేట పిసా మండల అధ్యక్షులు చప్పలి శంకర్రావు, కొర్ర నర్సింగరావు, మాతే అప్పలకొండ,వంతల.కోటేశ్వరరావు,వెలుగు సీసీలు, వివో ఏలు, ట్రైకర్ లబ్ధిదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్‌లో ఎస్సై పదోన్నతి పరీక్షలు విజయవంతం





**విశాఖపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** విశాఖ రేంజ్ పరిధిలోని పోలీసు సిబ్బందికి నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) పదోన్నతి అర్హత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ పరీక్షలను రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి పర్యవేక్షించారు.

నాలుగు జిల్లాల నుంచి అభ్యర్థుల పాల్గొనిక

కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ మైదానంలో జరిగిన ఈ పరీక్షల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం సిటీ, అనకాపల్లి జిల్లాలకు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ మరియు ఏఎస్ఐలు పాల్గొన్నారు. మొత్తం 45 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలో అర్హత సాధించి తదుపరి దశకు చేరుకున్నారు. వ్రాత పరీక్షల అనంతరం ప్రాక్టికల్ పరీక్షలు మొదటి రోజు వ్రాత పరీక్షలు నిర్వహించగా, రెండవ రోజు అవుట్‌డోర్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో అభ్యర్థుల శారీరక దృఢత్వం, ఫీల్డ్ పనితీరు, మరియు కార్యాచరణ నైపుణ్యాలను పరీక్షించారు. డ్రిల్, ఆయుధ వినియోగంపై పరీక్ష

పోలీసు క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచే డ్రిల్ ప్రదర్శనను అభ్యర్థులు ప్రదర్శించారు. అలాగే ఆయుధాలను అమర్చడం, వాటి వినియోగ విధానంపై అభ్యర్థుల ప్రావీణ్యాన్ని పరీక్షించారు.

నేరం జరిగినప్పుడు సాక్ష్యాధారాలను ఎలా సేకరించాలి, వేలిముద్రలు, పాదముద్రలను శాస్త్రీయంగా ఎలా భద్రపరచాలనే అంశాలపై ప్రత్యక్ష పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు అభ్యర్థుల పరిశోధన నైపుణ్యాలను అంచనా వేసేందుకు ఉపయోగపడ్డాయి. మౌఖిక పరీక్షలో చట్టాలపై అవగాహన ఐజీ గోపినాథ్ జట్టి మరియు బోర్డు సభ్యులు అభ్యర్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మూడు నూతన చట్టాలపై ప్రశ్నలు అడిగి వారి చట్టపరమైన అవగాహనను పరీక్షించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదు, బాధ్యత కూడా పెరుగుతుంది. ప్రస్తుత కాలంలో నూతన చట్టాలపై అవగాహన అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను త్వరలో ఎస్సై శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు 16వ బెటాలియన్ కమాండెంట్ ఎం. అరుణ్ బోస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రేంజ్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల్లో అనకాపల్లి పోలీస్ సత్తా

**ఆల్‌రౌండ్ ఛాంపియన్‌గా నిలిచిన మహిళా కానిస్టేబుల్ పావని కుమారి**





**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 08 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ లింగేటి పావని కుమారి క్రీడా రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా పేరు ప్రతిష్టలను జాతీయ స్థాయికి చాటిచెప్పారు. ఇటీవల నిర్వహించిన “జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2025”లో ఆమె అద్భుత ప్రదర్శనతో మహిళల ఆల్‌రౌండ్ ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో పావని కుమారి తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ మొత్తం ఏడు విభాగాల్లో పతకాలు సాధించారు. 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుపందేలు, లాంగ్ జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో మరియు షటిల్ బ్యాడ్మింటన్ వంటి విభిన్న క్రీడల్లో ఆమె ప్రతిభ మెరిసింది. ఒకేసారి ఇన్ని విభాగాల్లో విజయం సాధించడం ఆమె క్రీడా నైపుణ్యానికి నిదర్శనం.

పావని కుమారి గతంలో కూడా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ 100 మీటర్ల పోటీల్లో మరియు ట్రైథలాన్‌లో పతకాలు సాధించడమే కాకుండా, 2018లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీస్ క్రీడలు, 2024లో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లలో జిల్లా తరపున పాల్గొని తన సత్తాను నిరూపించారు. ఈ విజయంతో ఆమెను విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి మరియు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పావని కుమారి సాధించిన విజయాలు పోలీస్ శాఖలోని ఇతర సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి జిల్లా మరియు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు తదితరులు మరియు పోలీస్ సిబ్బంది ఆమెను అభినందించారు.

## ఏపీ డిప్యూటీ సీఎంని కలిసిన జనసేన నాయకులు బెహరా భాస్కరరావు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 8 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా, జనసేన పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు బెహరా భాస్కరరావు కూడా హాజరై, ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. విమానాశ్రయంలో జరిగిన ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పార్టీ కార్యకలాపాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై నాయకులు చర్చించినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ కూడా నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతంపై సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఉప ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని, ఆయనకు హర్షాతిరేక స్వాగతం పలికారు. ఈ భేటీ ద్వారా విశాఖపట్నం ప్రాంతంలో జనసేన పార్టీ శక్తి మరింత బలపడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## బోగస్ ఎస్టీ సర్టిఫికెట్‌పై విచారణకు ఫిర్యాదు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఏప్రిల్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలో బోగస్ ఎస్టీ సర్టిఫికెట్ వినియోగంపై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వేములపూడి మౌళి మోహన్ అనే వ్యక్తి వాల్మీకి కులస్తుడిగా తప్పుడు కుల ధృవీకరణ పత్రం పొందినట్లు ఆరోపణలు ఉన్నాయని పీసా ఉపాధ్యక్షుడు లకే రామచంద్రుడు తెలిపారు.ఈ విషయంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎస్టీ కులానికి చెందని వ్యక్తి తప్పుడు సర్టిఫికెట్‌తో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్నాడని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులను పరిరక్షించాలని, చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సుర్ల అప్పారావు, పెదపూడి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.


# విశాఖ పశ్చిమలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు





**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 8 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. సుమారు రూ.2.39 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ఎంపీ ఎం. శ్రీ భరత్ మరియు ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం బుధవారం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని 52, 89, 90వ వార్డుల్లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సాక్ష్యమయ్యారు. వుడా కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన స్వర్ణ వార్డు కార్యాలయ భవనం ప్రారంభించబడింది. అదే ప్రాంతంలో రూ.18 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తును కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నిర్మాణాలు స్థానిక ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడనున్నాయి. కనకమహాలక్ష్మినగర్‌లో రూ.13.45 లక్షలతో అభివృద్ధి చేసిన పబ్లిక్ పార్కు మరియు రూ.32.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. కాకాని నగర్‌లో రూ.35 లక్షలతో నిర్మించిన మహిళా భవనం మహిళల సాధికారతకు తోడ్పడనుంది. అలాగే ఏఎస్ఆర్ నగర్‌లో రూ.18 లక్షలతో ఆధునీకరించిన పార్కును ప్రజలకు అంకితం చేశారు.
కొత్తపాలెంలో రూ.19.6 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కు మరియు రూ.49.80 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. సంతోష్ నగర్‌లో ముస్లిం కమ్యూనిటీ హాల్ (రూ.19.90 లక్షలు) మరియు మరో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు (రూ.19.85 లక్షలు) ప్రారంభమయ్యాయి. ఆదర్శ్ నగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన విశ్వబ్రాహ్మణ (కంశాలి) కమ్యూనిటీ హాల్‌ను ఎంపీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పార్కులు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీయుఎఫ్ఐడిసి డైరెక్టర్ అంగ ప్రశాంతి, స్థానిక నాయకులు బొడ్డేటి విజయ్, వై తిరుమలరావు, వి.చంద్రశేఖర్, బొమ్మిది రమణ, ప్రసాద్, అరుణ్, దాడి రమేష్, దాడి రమేష్ నాయుడు తదితరులు, వివిధ శాఖల అధికారులు మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు. మొత్తంగా, ఈ అభివృద్ధి పనులు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడంలో కీలకంగా మారనున్నాయి.




## పలాస కాశీబుగ్గ జంటపట్టణంలో అడలెత్తిస్తున్న దొంగలు.



**పలాస: ఏప్రిల్ 8 (పెన్ పవర్ )**శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో దొంగలు అడలితిస్తున్నారు. మంగళవారం ఓ బంగారం షాపులో దొంగతనం జరిగిన కొన్ని గంటల్లో అర్ధరాత్రి దాటక మూడు దుకాణాల లో చోరీ జరిగింది. కాశీబుగ్గ ఓల్డ్ ఎన్. హెచ్. 5 రోడ్డు లో చికెన్ షాప్ లో, ఓ డెకరేషన్ షాప్ లో, రైల్వే స్టేషన్ సమీపంలో ఓ షాపు లో సుమారు రూ 75 వేల రూపాయలు దుండుగులు లూటీ చేసినట్లు సమచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. స్థానికంగా సర్వత్ర తీవ్రంగా భయాందోళనకు గురవుతున్నారు. పోలీస్ సిబ్బంది మరింత పటిష్టంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా జరుగుతున్న ఈ పరిణామాలు ఎప్పుడు ఎలా దారికిస్తాయో నన్న ఆందోళన సర్వత్రాన్ని నెలకొంది.


## మాజీ మంత్రికి గృహనిర్బంధం





**పలాస ఏప్రిల్ 7( పెన్ పవర్)** మహిళల లను కించపరుస్తూ ఏబీఎన్ అధినేత వేమూరి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు చర్యలను నిరసిస్తూ శ్రీకాకుళం ఆయన కార్యాలయం వద్దకు నిరసనను తెలియజేసేందుకు బయలుదేరిన మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు ను పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు ఈ చర్యలు పట్ల అప్పలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశములో రాజ్యాంగ హక్కులకు విలువలకు తావు లేదా అని ప్రశ్నిస్తూ తీవ్రంగా ఖండించారు

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: పలాస ఆర్డీవో ఆర్ అప్పలరాజు




**శ్రీకాకుళం జిల్లా పలాస (పెన్ పవర్ )**పలాస ఆర్డిఓ కార్యాలయం నందు సబ్ డిస్టిక్ మల్టీ లెవెల్ అప్రూవియట్ అథారిటీ మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీ ఆర్. అప్పలరాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్టరీత్యా నేరం
ప్రతి స్కానింగ్ సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీల పేర్లు ప్రభుత్వానికి తెలియపరచాలి.
లేనియెడల ప్రభుత్వానికి తెలియపరచని స్కానింగ్ సెంటర్ లపై తగు చర్యలు ఉంటాయని తెలియపరిచారు.
గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వయస్సు నిండని ఆడపిల్లల వివాహాలు జరగకుండా చూడాలి.
ఒకవేళజరిగినట్లయితే వాటిపై ప్రభుత్వం ప్రత్యేకమైన నిఘా వ్యవస్థ ఉందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎ.ఎడ్మశ్రీ డాక్టర్ మేరీ క్యాథరిన్ ,పలాస సూపర్డెంట్ మరియు పీడియాట్రిషన్ డాక్టర్ తమ్మినేని పాపినాయుడు
గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల,
పలాస ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ ,ఐసిడిఎస్ సిపి శ్రీమతి కే పార్వతి,ఎ.హెయో శ్రీమతి ఎస్ విజయలక్ష్మి, ఎ.హెయో శ్రీమతి పి మోహిని రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్...





**శ్రీకాకుళం జిల్లా పలాస ( పెన్ పవర్)**పలాస కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు పోలీస్ అధికారులు, పలాస ఎక్సైజ్ అధికారులతో ఈ సమావేశం జరిగింది.
మే 9న రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించాలని రాష్ట్ర, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థల నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మే 9వ తారీఖున జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామని జడ్జి తెలిపారు.
ఈ సందర్భంగా న్యాయమూర్తి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అధిక సంఖ్యలో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను తక్షణమే గుర్తించాలని, పార్టీలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. రమేష్, కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆఫ్షోర్ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం!...

- **జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విఠల్..**
- **ప్రాజెక్ట్ నేపథ్యం మరియు ప్రాముఖ్యత నీటి పంపిణీ:**

**శ్రీకాకుళం జిల్లా పలాస.(పెన్ పవర్ )**ఈ రిజర్వాయర్ ద్వారా మూడు నియోజకవర్గాల్లోని ఐదు మండలాలకు చెందిన 26,000 ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి త్రాగునీరు కూడా సరఫరా అవుతుంది. ఈ ప్రాజెక్టును 2009 ఎన్నికల కంటే ముందే అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేవలం ?120 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసి వదిలేశారు.
అనంతరం 2014లో గౌతు శివాజీ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత, ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే పట్టుదలతో అప్పటి ప్రభుత్వంపై గెడ్డం దీక్ష చేపట్టి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఒప్పించి ?465 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఇందులో సుమారు ?290 కోట్లు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసమే కేటాయించారు. దురదృష్టం 2019లో వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని, కనీసం నిధులు కూడా కేటాయించలేదని, ప్రగల్భాలకు తప్ప ఆచరణ సన్యుడిగా అప్పలరాజు మిగిలిపోయాడని విఠల్ పేర్కొన్నారు.
అనంతరం 2024 లో అధికారం చేపట్టిన ఎమ్మెల్యే గౌతు శిరీష , మంత్రివర్యులు అచ్చెన్నాయుడు సహకారంతో మళ్ళీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అదనంగా ?130 కోట్లను మంజూరు చేయించారని పేర్కొన్నారు.



పనుల పురోగతి:
ప్రస్తుతం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, వచ్చే ఏడాది కల్లా నీరు అందించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.
పలాస-కాశీబుగ్గ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే శిరీష పూర్తి చేయబోతున్నారని ప్రాజెక్టు పనులు వైసిపి నాయకులు పరిశీలించ వచ్చని ఆయన వివరించారు.

## చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

- **క్యూ లైన్లలో అంతరాయం లేకుండా ప్రసాదాల పంపిణీ**
- **పారిశుధ్యం బాధ్యత స్వచ్ఛంద సంస్థలదే**
- **ఆహార భద్రతపై ప్రత్యేక సూచనలు**





**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 8 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి చందనోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయ పరిపాలనా భవనంలో కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి వెంకట్రావు అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోపాలపట్నం పోలీసులు, జీవీఎంసీ హెల్త్ డిపార్ట్‌మెంట్, మెడికల్ డిపార్ట్మెంట్, ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు ఆహార పదార్థాలు పంపిణీ చేసే సమయంలో క్యూ లైన్లకు ఎటువంటి ఆటంకం కలగకూడదని అధికారులు స్పష్టం చేశారు.
భక్తులు కదులుతున్న సమయంలోనే ప్రసాదాలు అందించాలి. పంపిణీ కోసం భక్తులను ఆపడం వల్ల లైన్లు జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ప్రసాదాల పంపిణీ జరిగే ప్రాంతంలో పరిశుభ్రత నిర్వహణ పూర్తిగా సంబంధిత సంస్థల బాధ్యతగా నిర్ణయించారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించిన సంస్థలను తక్షణమే అక్కడి నుండి తొలగిస్తామని ఈఓ హెచ్చరించారు. ఆహార భద్రతపై ప్రత్యేక సూచనలు, ఫుడ్ సేఫ్టీ అధికారి చక్రవర్తి మాట్లాడుతూ భక్తులకు అందించే ఆహారం వేడిగా ఉండాలి. ఫుడ్ పాయిజన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వాలంటీర్లు తప్పనిసరిగా గ్లౌజులు, హెడ్ క్యాప్‌లు ధరించాలి. జీవీఎంసీ అధికారులు ప్రసాదాల పంపిణీలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. కేవలం పర్యావరణహిత వస్తువులను మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు.
గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ పోలీసు శాఖ వద్ద ఉన్న జాబితాలో ఉన్న సంస్థలకే స్టాల్స్ అనుమతి
వాహన పాసులు కూడా ధృవీకరణ తర్వాత మాత్రమే అనుమతించబడతాయని తెలిపారు.
చందనోత్సవం పేరుతో కొన్ని సంస్థలు బయట భక్తుల నుండి చందాలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఈఓ తెలిపారు.
అలాంటి సంస్థలపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డా. రామిరెడ్డి మెడికల్ డిపార్ట్మెంట్, మధులత ఎస్‌డీసీ, పాలూరి నర్సింగరావు పర్యవేక్షణ అధికారి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ జాబ్స్ కు శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి గల యువకులకు ఆహ్వానం.



కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 8.** ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో స్థానికంగా ఉన్న యువతి యువకులకు వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో యూనిఫాం జాబ్స్కు సంబంధించి శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి ఉన్న యువకులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆసక్తి ఉన్న యువకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శిక్షణ ఇవ్వవలసి ఉంటుందన్నారు. దీని ద్వారా పదవ తరగతి ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు స్థానికంగా శిక్షణ పొందితే ఉద్యోగాలలో స్థిరపడటానికి ఒక చక్కని అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న శిక్షకులు (ట్రైనర్స్) కళాశాల ఆఫీసులో సంప్రదించాలని ఆమె కోరారు.

# మెనూ సక్రమంగా అమలు చేయండి..

**జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు.**

**అరకులోయ పెన్ పవర్ 8:**అరకులోయ మండల కేంద్రం ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల (పి టి జి) పాఠశాలను జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి గృహాలు, వంటశాల భోజనంలో అమలవుతున్న మెనూను పరిశీలించారు. పాఠశాలలో మెనూ చార్ట్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా అందించాల్సిన గుడ్లు, అరటిపండ్లు, చెక్కిళ్ళు,అందించకపోవడం, కూర, సాంబారులో తగిన మోతదులో వంట నూనె లేకపోవడం పై ఆయన తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

పాఠశాలల్లో పై స్థాయి అధికారుల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో వేర్వేరుగా సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. విద్యార్థుల పఠన స్థాయిని అడిగి తెలుసుకుని, వారు ఉత్తమ ఫలితాలు సాధించాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమణ, బీజేపీ జిల్లా కార్యదర్శి స్వాభి రాంచందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనకు ప్రజలందరి సహకారం అవసరం




డీఎంహెచ్ఓ డా. సరిత

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 8:**క్షయ వ్యాధి (టిబి) నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా పెదగెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగరం, వాల్మీకి పేట, ఎస్టీ కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సరిత మాట్లాడుతూ దేశం నుంచి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికతో గ్రామస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.శిబిరంలో ఆధునిక హ్యాండ్ హెల్డ్ ఎక్స్–రే పరికరం ద్వారా 14 సంవత్సరాల పైబడిన వారికి ఉచితంగా స్క్రీనింగ్ నిర్వహించగా, ఏఐ సాంకేతికత ద్వారా ఒక గంటలోనే ఫలితాలు అందజేస్తున్నామని వివరించారు. మొత్తం 75 మందికి ఎక్స్–రే పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.క్షయ వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, కఫంలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రూనాట్ , సిబినాట్ యంత్రాల ద్వారా ఉచితంగా కఫం పరీక్షలు నిర్వహిస్తున్నామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నుంచి 8 నెలల పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నామని చెప్పారు. అదనంగా, చికిత్స సమయంలో పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, ఎస్టీఎల్ఎస్ వంశీధర్, ఎంఎల్హెచ్‌పీలు కే. ప్రసన్న, ఎం. విజయకుమారి, ఎస్. సునీత క్రేజ తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన గొర్రెల శ్రీధర్ కుటుంబ సభ్యులు



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 08:**కేంద్ర విమానయానశాఖ మంత్రివర్యులు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, యువ నాయకులు కింజరపు రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ మరియు వారి కుటుంబ సభ్యులు

ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు శ్రీధర్ గతో మరియు వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## మారుమూల గిరిజన గ్రామాల్లో బిజెపి బలోపేతమే లక్ష్యం



**స్టాఫ్ రిపోర్టర్ గూడెం కొత్త వీధి/చింత పల్లి పెన్ పవర్,ఏప్రిల్ 8:**మారుమూల గిరిజన గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఏపీ ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు సూచించారు. జిల్లాలోని చింతపల్లి మండలం, కొత్తపాలెం పంచాయతీ లో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా జెండా ఎగరవేసి నాయకులు కార్యకర్తలును ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. గిరిజన గ్రామాల్లో విరివిగా మన ఊరు మన జెండా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం మండలాధ్యక్షులు ఎస్ బాలకృష్ణ. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసరావు, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు వరుణ్ రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను, రమణ. చిన్నా రావు .రాంబాబు. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ ద్వారా బాలల మేధాశక్తి పెంపు లక్ష్యం



**జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 8:**పోలవరం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో బాలబాలికల మేధాశక్తి పెంపొందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో 2026 సంవత్సరం 8వ పోషణ పక్వాడ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని 8 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలల మేధో వికాసం కోసం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ పోషణ పక్వాడ కార్యక్రమం ఈ నెల 9 నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించనున్నట్లు చెప్పారు.తల్లి–శిశు పోషణ, 0--3 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి, 3--6 సంవత్సరాల పిల్లలకు ఆటల ఆధారిత విద్య, తల్లిదండ్రుల పాత్ర, స్క్రీన్ టైం తగ్గింపు వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు వివరించారు. అలాగే సమాజ మద్దతుతో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ప్రతి కేంద్రంలో బాలలకు ఆటపాటల ద్వారా విద్యపై ఆసక్తి పెంచే విధంగా అంగన్వాడీ టీచర్లు పనిచేయాలని, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందించాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. ఉమా, డీఎంహెచ్ఓ పి. సరిత, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సిహెచ్. రాఘవ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## పలాస--కాశిబుగ్గలో "స్క్రాప్ గురు " యాప్ ప్రారంభం




**శ్రీకాకుళం జిల్లా.పలాస (పెన్ పవర్ )**పలాస--కాశిబుగ్గ ప్రాంతంలో స్క్రాప్ తీసుకెళ్లే విధానాన్ని సులభం చేయడానికి "స్క్రాప్ గురు " అనే మొబైల్ యాప్‌ను పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఈ యాప్ ప్రారంభించారు. ఇకపై ప్రజలు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటి దగ్గర నుంచే యాప్ ద్వారా స్క్రాప్ పికప్ బుక్ చేసుకోవచ్చు.

ఈ సేవ ప్రస్తుతం పలాస, కాశిబుగ్గతో పాటు సమీప గ్రామాల్లో అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నారు.

ఈ యాప్‌లో డోర్‌స్టెప్ పికప్, సరైన బరువు కొలత, న్యాయమైన ధర, వెంటనే డబ్బు చెల్లింపు వంటి సౌకర్యాలు ఉన్నాయి. దీంతో స్క్రాప్ అమ్మే వారికి మోసం జరిగే అవకాశం లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తామని సంస్థ తెలిపింది.

నగరాన్ని శుభ్రంగా ఉంచడమే ఈ యాప్ ముఖ్య ఉద్దేశమని ప్రతినిధి సాయి కాంత్ మీడియాముఖంగా తెలిపారు...

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో మూడో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 8 :** కర్నూలులో ఈనెల4,5 తేదీల్లో రాష్ట్ర స్థాయి రగ్బీ సీనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో శ్రీకాకుళం పురుషుల జట్టు మూడో స్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ మేరకు బుధవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు డొంకన రామకృష్ణ గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీ, సర్టిఫికెట్స్ , మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ పారతీశం,ట్రెజరర్ కే. రఘునాధరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాడాన నారాయణరావు, కే.కే. రామిరెడ్డి, డిగ్రీ కాలేజీ పి.డి బి. సత్యనారాయణ,జిల్లా టీంకు కోచ్ గా వ్యవహరించిన కే.సీతయ్య పాల్గొన్నారు.

## జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టెక్కలి వైసిపి నేతలు




**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 8 :** వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో టెక్కలి వైఎస్ఆర్సిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కోత సతీష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు , సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి మూలపేట పోర్టు పనులు జాప్యం అవుతున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు.

## ఆరికివలస పాఠశాలలో వైభవంగా చదువుల తల్లి విగ్రహ ఆవిష్కరణ



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 8 :** సంతబొమ్మాలి మండలం ఆరికివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం శ్రీ సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, విగ్రహాన్ని ఆవిష్కరించారు. దివంగత ద్రోణాద్రి పెంటయ్య – లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు ద్రోణాద్రి రామారావు – రమణమ్మ దంపతులు ఈ విగ్రహాన్ని పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జే చిన్నవాడు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో ఆధ్యాత్మికతను, చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని దాతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు చేసిన ఈ సామాజిక సేవను గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, ఉపాధ్యాయిని హరిప్రియ,సర్పంచ్ ప్రతినిధి గున్న దండాశి, విద్యాకమిటి చైర్మన్ కర్రెమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com